మెరుగైన వైద్య సేవలు అందించాలి

- డీసీహెచ్‌వో సంగారెడ్డి
- జోగిపేట ప్రభుత్వ దవాఖాన సందర్శన

జోగిపేట ప్రభుత్వ దవఖానలో రోగులతో మాట్లాడుతున్న డీసీహెచ్‌వో సంగారెడ్డి

అందోల్, సెప్టెంబర్ 6: దవాఖానకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని (డీసీహెచ్‌వో) ప్రభుత్వ దవాఖానల జిల్లా సమన్వయ కర్త సంగారెడ్డి అన్నారు. శుక్రవారం జోగిపేట ప్రభుత్వ దవాఖానను సందర్శించిన ఆయన రోగులు, వారి బంధువులతో మాట్లాడారు. దవాఖానలో పారిశుధ్య పనులు, ఇతర సౌకర్యాలు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు ఇకపై తరుచూ ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామన్నారు. జోగిపేట దవాఖానలో వైద్య ఆరోగ్య శాఖల మంత్రి ప్రత్యేక చొరవతో దవఖానలో అన్ని రకాల వసతులు కల్పిస్తామన్నారు. వర్షాలు పడుతున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని, వైద్యులు ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ఈ సందర్భంగా వైద్యులకు పలు సూచనలు చేశారు. అన్ని రకాల వైద్య సేవలు, అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయని ప్రజలు వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో దవాఖాన సూపరిండెంటెండ్ సౌజన్య, వైద్యులు, సిబ్బంది తది తరులు ఉన్నారు.

మట్టి విగ్రహాలు పర్యావరణానికి మేలు

మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

సదాశివపేట, సెప్టెంబర్ 6 : మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలు పర్యావరణానికి మేలు చేస్తాయని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పీవోపీతో చేసిన విగ్రహాలతో ముప్పు తప్పదన్నారు. ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అపర్ణాశివరాజ్‌పాటిల్, వైస్ చైర్మన్ చింతా గోపాల్, మున్సిపల్ కమిషనర్ ఉమ, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ

సంగారెడ్డి, సెప్టెంబర్ 6 : నియోజకవర్గంలోని నాలుగు మండలాలు, రెండు మున్సిపాలిటీల పరిధిలోని లబ్ధిదారులకు శుక్రవారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో సీడీసీ మాజీ చైర్మన్లు కాసాల బుచ్చిరెడ్డి, విజేందర్‌రెడ్డి, డాక్టర్ శ్రీహరి, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, కార్యదర్శి నర్సింహులు, మండల అధ్యక్షుడు చక్రపాణి, మధుసూదన్‌రెడ్డి, విఠల్, గోవర్ధన్‌రెడ్డి, నగేశ్, శ్రీధర్, జలేందర్, శ్రావణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు

కోహీర్, సెప్టెంబర్ 6 : జహీరాబాద్ నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేశారు. శుక్రవారం జహీరాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్ధిదారులకు ఎమ్మెల్యే మాణిక్‌రావు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తట్టు నారాయణ, ఝరాసంగం మండల అధ్యక్షుడు వెంకటేశం పాల్గొన్నారు.

బైరు మల్లయ్య పోరాట యోధుడు

బైరు మల్లయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

సంగారెడ్డి, సెప్టెంబర్ 6 : కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు బైరు మల్లయ్య తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రమేశ్‌గౌడ్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని సుందరయ్య భవన్‌లో బైరు మల్లయ్య వర్ధంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కల్లు గీత కార్మికుల కోసం ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు కృష్ణగౌడ్, నర్సింహులు, దత్తు, వెంకటేశంగౌడ్, కృష్ణ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలి

పాఠశాలలో భోజనాన్ని పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారి ఐనిష్

ఝరాసంగం, సెప్టెంబర్ 6 : విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని మండల ప్రత్యేక అధికారి ఐనిష్ నిర్వాహకులకు సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని కుప్పానగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం నిర్వహణ పనులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం గ్రామంలో డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన వెంట ఎంపీడీవో సుధాకార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

కాంట్రాక్టు కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్

సదాశివపేట, సెప్టెంబర్ 6 : ప్రైవేటు పరిశ్రమల్లో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సీఐటీయూ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మికులందరికీ చట్టపరమైన సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ నెల 30వరకు కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై సర్వే నిర్వహించి పోరాటాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు నీలం మల్లేశం, శ్రీనివాస్, రవికుమార్, నాగరాజు, శ్రీనివాస్, జనార్దన్ పాల్గొన్నారు.

ప్రైవేట్ దవాఖానలపై చర్యలు తీసుకోవాలి

మాట్లాడుతున్న జయరాజు

సంగారెడ్డి, సెప్టెంబర్ 6 : టెస్టుల పేరుతో అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ దవాఖానలపై చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి జయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని సుందరయ్య భవన్‌లో శాఖా మహాసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైద్యాధికారులు స్పందించి అధిక ఫీజులు వసూలు చేస్తున్న దవాఖానాలను గుర్తించి సీజ్ చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు యాదగిరి, మణి, రాధ, పద్మమ్మ, మాణెమ్మ, రజిత తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే

ఉపాధ్యాయులను సన్మానించిన సంగారెడ్డి లయన్ క్లబ్ ఆదర్శ కమిటీ సభ్యులు

సంగారెడ్డి, సెప్టెంబర్ 6 : విద్యార్థులను తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ విజయేందర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం పోతిరెడ్డిపల్లి ఒక బ్యాంకెట్ హాల్‌లో సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని సంగారెడ్డి లయన్స్ క్లబ్ ఆదర్శ అధ్యక్షుడు జార్జ్ మ్యాథ్యూ అధ్యక్షతన 40మంది ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో లయన్ క్లబ్ రీజియన్ చైర్మన్ కరుణాకర్‌గౌడ్, లయన్ క్లబ్ ప్రతినిధులు వెంకటేశం, రామప్ప, కృష్ణ, అనంతయ్య, ప్రభాకర్, మల్లేశం, సునీల్‌కుమార్, మణికొండ, సభ్యులు రాంగోపాల్, మాణిక్‌రావు, శ్రీనివాస్‌గౌడ్, రామకృష్ణారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, శ్రీధర్‌రెడ్డి, భరతయ్య, గురుపాదం తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌బీఐ ఆధ్వర్యంలో..

సంగారెడ్డి, సెప్టెంబర్ 6 : ఎస్‌బీఐ ఆధ్వర్యంలో సదాశివపేట మండల పరిధిలోని నందికంది, కంది మండల పరిధిలోని మామిడిపల్లి గ్రామాల పాఠశాలలు, శిశుమందిర్ ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో ఎస్‌బీఐ ముఖ్య అధికారి గిరికుమార్, డిప్యూటీ మేనేజర్ రజినీ పాల్గొన్నారు.

మట్టి వినాయకుడి విగ్రహాలు పంపిణీ

పటాన్‌చెరు: మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి,

పటాన్‌చెరు, సెప్టెంబర్ 6 : పటాన్‌చెరు డివిజనల్ 113లో మట్టి వినాయకుడి విగ్రహాలను ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్ పంపిణీ చేశారు. శుక్రవారం జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయకుడి విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో ఉచితంగా విగ్రహాలను అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్‌కుమార్, జీహెచ్‌ఎంసీ డిప్యూటీ కమిషనర్ సురేశ్, అఫ్జల్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

భారతీ నగర్ డివిజన్‌లో.

రామచంద్రాపురం, సెప్టెంబర్ 6 : భారతీ నగర్ డివిజన్‌లో జిహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయక ప్రతిమలను ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ అంజయ్య, సీనియర్ నాయకులు ఆదర్శ్ రెడ్డి, పరమేశ్ యాదవ్, ఐలేశ్, జిహెచ్‌ఎంసీ డిప్యూటీ కమిషనర్ సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

కోర్టు బార్ కార్యాలయంలో..

సంగారెడ్డి, సెప్టెంబర్ 6 : జిల్లా కేంద్రంలోని కోర్టు బార్ కార్యాలయంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి న్యాయవాదులకు మట్టి గణపతులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

వాసర్ గ్రామంలో..

సిర్గాపూర్, సెప్టెంబర్ 6 : మండలంలోని వాసర్ గ్రామంలో ఉన్న జడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం మంజులాదేవి దేశ్‌పాండ్ ఆధ్వర్యంలో మట్టి గణపతులను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ మేరకు స్థానిక ఉపాధ్యాయుల ప్రోత్సహంతో బాల, బాలికలు కలిసి మట్టి గణపతి ప్రతిమలను తయారు చేశారు. కార్యక్రమంలో టీచర్లు రహీం, వెంకట్‌రాం, తుకారం, వెంకట్‌రాథోడ్, గణపతి, తుకారం, విద్యార్థులు సిబ్బంది ఉన్నారు.

వరద కాల్వల నిర్మాణానికి రూ. 23కోట్లు మంజూరు

వరద కాల్వల నిర్మాణానికి స్థల పరిశీలన చేస్తున్న కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్

పటాన్‌చెరు, సెప్టెంబర్ 6 : పటాన్‌చెరు జీహెచ్‌ఎంసీ డివిజన్ 113లో రూ. 23కోట్లతో నూతనంగా నాలాలను నిర్మిస్తామని కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్ అన్నారు. శుక్రవారం పటాన్‌చెరు పట్టణంలోని లోతట్టు ప్రాంతాలైన నందన్ ప్రైడ్, కృషి డిఫెన్స్ కాలనీల్లో కార్పొరేటర్ జీహెచ్‌ఎంసీ అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంబేద్కర్ కాలనీ బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద ఉంచి తిమ్మక్క చెరువు వరకు ఓపెన్ నాలా నిర్మాణానికి రూ.6.5 కోట్లు, గాడిదకుంట, దోషం చెరువులలోని వరద నీరు ఇళ్లలోకి రాకుండా నూతనంగా ఓపెన్ నాలాను రూ.16.5కోట్లతో నిర్మించేందుకు జీహెచ్‌ఎంసీ నిధులు మంజూరు చేసిందన్నారు. నాలా నిర్మాణం కోసం ఎస్‌ఎన్‌డీపీ డిప్యూటీ ఇంజినీర్ వర్షిత్, ఎన్‌డీపీ ఏఈ శివకుమార్, జీహెచ్‌ఎంసీ ఎలక్ట్రికల్ అధికారులతో స్థల పరిశీలన చేశామన్నారు. కార్యక్రమంలో దొండ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నేతను పరామర్శించిన ఎమ్మెల్సీ

బీఆర్‌ఎస్ నేత బ్రహ్మేందర్‌గౌడ్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

జిన్నారం, సెప్టెంబర్ 6 : మండల కేంద్రానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు బ్రహ్మేందర్ గౌడ్ తండ్రి సత్తయ్యగౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు శుక్రవారం బ్రహ్మేందర్‌గౌడ్ కుటుంబీకులను పరామర్శించారు. అలాగే ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి సోదరుడు గూడెం మధుసూదన్‌రెడ్డి కుటుంబీకులను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు వెంకటేశంగౌడ్ ఉన్నారు.

ఎంఈవో కార్యాలయాన్ని ముట్టడించిన యువకులు

ఎంఈవో కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేస్తున్న దెగుల్‌వాడి యువకులు

కంగ్టి, సెప్టెంబర్ 6 : ఉపాధ్యాయులను నియమించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం కంగ్టి ఎంఈవో కార్యాలయాన్ని మండలంలోని దెగుల్‌వాడి గ్రామానికి చెందిన నిరుద్యోగ యువకులు ముట్టడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాఠశాలలో 140 మందికి పైగా విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని, ముగ్గురు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. కొత్తగా వచ్చిన హెచ్‌ఎం వారంలో ఒకరోజు మాత్రమే హాజరవుతున్నారని తెలిపారు. ఇద్దరు ఉపాధ్యాయులతో విద్యార్థులకు బోధన సరిగా కొనసాగడం లేదన్నారు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం ఎంఈవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు గొల్ల శంకర్, రాజేశ్వర్, కిష్టారెడ్డి, రాములు, మంగమ్మ, శంకర్ తదితరులు ఉన్నారు.

ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం భవనం పరిశీలన


అధికారులతో మాట్లాడుతున్న ట్రైనీ కలెక్టర్ మనోజ్

హత్నూర, సెప్టెంబర్ 6 : మండల పరిధిలోని దౌల్తాబాద్‌లో నిర్మిస్తున్న ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం భవన నిర్మాణ పనులను శుక్రవారం ట్రైనీ కలెక్టర్ మనోజ్ పరిశీలించారు. ప్రభుత్వం రూ.20లక్షల నిధులతో నిర్మిస్తున్న భవనం పనులు నిధుల కొరతతో ఆగిపోయాయి. అధికారులు అదనంగా నిధులు మంజూరు కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. రూ.6లక్షల మంజూరుకు ప్రతిపాదనలు సిద్ధం చేయడంతో పనులు పరిశీలించి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఆర్‌అండ్‌బీ ఈఈ రాంబాబు, పీఆర్‌డీఈ సురేశ్‌కుమార్, ఏఈ శశిధర్ రెడ్డి, ఎంపీడీవో శంకర్, వైద్యురాలు చైతన్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌జీఎఫ్ క్రీడల్లో మోడల్ విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులకు బహుతమతులు ప్రదానం చేసిన ఉపాధ్యాయులు

బొల్లారం, సెప్టెంబర్ 6: ఎస్‌జీఎఫ్ క్రీడోత్సవాల్లో ప్రతిభ చూపించిన తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులను అభినందించేందుకు పాఠశాలలో ప్రిన్సిపాల్ బాలకృష్ణ, పీడీ శశిరేఖ ఆధ్వర్యంలో సభ ఏర్పాటు చేశారు. శుక్రవారం విద్యార్థులను అభినందించి బహుమతులు అందజేశారు.

జిట్టా బాలకృష్ణారెడ్డి మృతి తీరని లోటు

జిన్నారం, సెప్టెంబర్ 6 : రాష్ట్ర యువజన సంఘాల అధ్యక్షుడు జిట్టా బాలకృష్ణారెడ్డి మృతి తీరని లోటని సంఘాల నాయకుడు వెంకటేశంగౌడ్ అన్నారు. ఉమ్మడి మండలంతో ఆయనకు ఆత్మీయ అనుబంధం ఉందన్నారు. యువజన సంఘాలకు ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.

కోహీర్ ఎస్సైగా సతీశ్



కోహీర్, సెప్టెంబర్ 6 : కోహీర్ ఎస్సైగా గోపతి సతీశ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. మిర్యాలగూడ నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతిఒక్క రూ సహకరించాలన్నారు.

మద్యం మత్తులో కాల్ చేసిన వ్యక్తిపై కేసు.. అరెస్ట్

సిర్గాపూర్, సెప్టెంబర్ 6 : మద్యం మత్తులో 100కు 14 సార్లు కాల్ చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్టు సిర్గాపూర్ ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక ఠాణాలో అదుపులోకి తీసుకున్న నిందితుడిని చూయిస్తూ మాట్లాడారు. మండల పరిధిలోని పోచాపూర్‌కు చెందిన దూదేకుల నయీం ప్రతి రోజు సాయంత్రం మద్యం తాగి 100 కు కాల్ చేసి, మా అమ్మ భూమి ఇవ్వడం లేదంటూ 14 సార్లు ఫోన్ చేసినట్టు రికార్డ యిందని పేర్కొన్నారు. ఆ వ్యక్తిని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

సీఎస్సీ హెల్త్‌కేర్‌లో ఫ్లెబోటమిస్ట్ ఇంటర్వ్యూలు

సంగారెడ్డి, సెప్టెంబర్ 6 : సీఎస్సీ హెల్త్‌కేర్‌లో ఫ్లెబోటమిస్ట్ ఉద్యోగాలకు ఈ నెల 8, 9 తేదీల్లో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు సీఎస్సీ మేనేజర్ సురేశ్‌కుమార్ తెలిపారు. ఈ ఇంటర్వ్యూలు సంగారెడ్డి ప్రభుత్వ దవాఖాన 108 కార్యాలయంలో ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆయా తేదీల్లో నిర్వహిస్తామన్నారు. మండలాల వారీగా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లు, జిరాక్స్ సెట్‌ను తీసుకు రావాలన్నారు. వివరాలకు 9640265093, 8500606208 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

పిడుగు పడి ఎద్దు మృతి

సిర్గాపూర్, సెప్టెంబర్ 6 : పిడుగు పడి ఎద్దు మృతి చెందిన ఘటన మండల పరిధిలోని ఉజలంపాడ్ తండాలో శుక్రవారం సాయంత్రం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలు. తండాకు చెందిన నెహ్రూ రాథోడ్ పత్తి చేనులో ఎద్దులను మేపుతుండగా వర్షంతో పాటు పిడుగు పడింది. ఎద్దు అక్కడికక్కడే మృతి చెందగా రైతు నెహ్రూకు స్వల్పంగా గాయాలయ్యాయి. ఎద్దు విలువ రూ.80 వేల వరకు ఉంటుందని బాధిత రైతు తెలిపారు. ఘటనా స్థలాన్ని తహసీల్దార్ ఉమాశంకర్ సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. ప్రభుత్వం ద్వారా బాధిత రైతుకు ఆర్థికసాయం అందించాలని గ్రామస్తులు తహసీల్దార్‌ను కోరారు.

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

కంది, సెప్టెంబర్ 6 : వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, ఇండ్లు కూలిపోయిన బాధితులకు తక్షణ సహాయం అందించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎం.నర్సింహులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం కంది డిప్యూటీ తహసీల్దార్ మల్లయ్యకు వినతి పత్రాన్ని సమర్పించారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు మాణిక్యం, మల్లయ్య, నరేందర్, చిన్న మల్లయ్య, సత్తమ్మ, మల్లమ్మ పాల్గొన్నారు.

పత్తి పంటకు తీరని నష్టం

వట్‌పల్లి, సెప్టెంబర్ 6 : అధిక వర్షాలతో పత్తి రైతులకు తీరని నష్టం వాటిల్లుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. మండల పరిధిలో వారం రోజులుగా కురుస్తున్న ముసురు వానలకు పత్తి మొక్కలు వాడు ముఖం పట్టాయని, పూత రాలిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి నష్టపోయిన పత్తి రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

వ్యక్తి అదృశ్యం

లక్ష్మయ్య(ఫైల్)

గుమ్మడిదల, సెప్టెంబర్ 6: ఆలయానికి దర్శనానికి వెళ్లిన వ్యక్తి అదృశ్యమైన ఘటన పోలీస్ స్టేషన్ పరిధిలోని వీరన్నగూడెంలో జరిగింది. ఎస్సై మహేశ్వర్‌రెడ్డి తెలిపిన వివరాలు.. ఐడీఏ బొల్లారం గ్రామానికి చెందిన మైలారం విజయ్, లక్ష్మయ్య(70)తో పాటు కుటుంబ సభ్యులు ఈ నెల 5న వీరన్నగూడెంలోని వీరభద్రస్వామి ఆలయానికి వచ్చి రాత్రి అక్కడే బస చేశారు. ఉదయం లేచే సరికి లక్ష్మయ్య కనిపించలేదు. ఎంత వెతికినా ఆచూకీ లభించకపోవడంతో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

మహిళ మెడలో నుంచి బంగారం గొలుసు చోరీ

న్యాల్‌కల్, సెప్టెంబర్ 6 : గుర్తు తెలియని వ్యక్తులు మహిళ మెడలో బంగారం గొలుసు చోరీ చేశారు. హద్నూర్ పోలీసుల కథనం ప్రకారం.. శుక్రవారం మధ్యాహ్నం జహీరాబాద్ పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన దంపతులు రుక్మిణీసంగన్న కలిసి బైక్‌పై రేజింతల్ గ్రామానికి వెళ్తున్నారు. ఈ క్రమంలో వారి వెంట బైక్‌పై గుర్తు తెలియని వ్యక్తులు ముసుగులతో వెళ్తున్నారు. ఖలీల్‌పూర్ శివారులో బైక్‌పై వెళ్తున్న మహిళ మెడలో నుంచి మూడు తులాల బంగారు గొలుసును లాక్కొని పారిపోయారు. దంపతులు బైక్‌పై నుంచి కింద పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. వీరిని వెంటనే 108 వాహనంలో జహీరాబాద్ దవాఖానకు తరలించారు. నిందితుల కోసం హద్నూర్ ఎస్సై రామనాయుడు, ఝరాసంగం ఎస్సై నవీన్ సిబ్బందితో న్యాల్‌కల్, ఝరాసంగం మండలాల్లోని గ్రామాల్లో గాలింపు చేపట్టారు. రుక్మాపూర్ శివారులోని గిరిజన తండాలోని మామిడి తోటలో దాక్కున్న దొంగలను గిరిజన యువకులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. వీరిది కర్ణాటకలోని బీదర్‌కు చెందిన వారని తెలిసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు హద్నూర్ పోలీసులు పేర్కొన్నారు.

పేర్లు నమోదు చేసుకోవాలి

పుల్కల్, సెప్టెంబర్ 6 : గణేశ్ మండపాల నిర్వాహకులు ఆన్‌లైన్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని ఎస్సై పాటిల్ క్రాంతి కుమార్ అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మండపాల నిర్వాహకులకు సూచించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు.

గర్భిణులు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలి

అంగన్‌వాడీలో గర్భిణులకు సీమంతం

కంది, సెప్టెంబర్ 6 : గర్భిణులు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని సంక్షేమ శాఖ జిల్లా అధికారి లలితాకుమారి సూచించారు. కంది మండలం చేర్యాల్ గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులకు సామూహిక సీమంతం, చిన్నారులకు అన్నప్రాసన, అక్షరభ్యాసం చేయించారు. అనంతరం జిల్లా సంక్షేమాధికారి మాట్లాడుతూ.. సరైన పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పోషణ్ అభియాన్ జిల్లా కో-ఆర్డినేటర్ సౌమ్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సునీతాబాయి, అంగన్‌వాడీ టీచర్లు వజ్రమాలి, అనిత, లక్ష్మి, ఆశ వర్కర్లు, గర్భిణులు పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

కంగ్టి, సెప్టెంబర్ 6: ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని మండల ప్రత్యేకాధికారి నూతన్‌కుమార్ అన్నారు. శుక్రవారం కంగ్టి, తడ్కల్ గ్రామాల్లో ఎంపీడీవో సత్తయ్య, ఎంపీవో సుభాశ్‌తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాలు కురుస్తుండడంతో ఇంటి పరిసరాల్లో నీటి నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు.

మాధవానికుంటలో..

బొల్లారం, సెప్టెంబర్ 6: బొల్లారం మున్సిపల్ పరిధిలోని మాధవానికుంట పరిశుభ్రత పనులు చేట్టారు. శుక్రవారంమున్సిపల్ పరిధిలోని మాదవాని కుంటలో మున్సిపల్ కమిషనర్ మంగతాయారు సిబ్బందితో క్లీనింగ్ పనులు చేయించారు. అనంతరం వినాయక నవరాత్రి ఉత్సవాల్లో ప్రతిమలను నిమజ్జనం చేయడానికి ఏర్పాట్లు చేసినట్లు కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో ఏఈ కిష్టయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎపిటోరియా పరిశ్రమ ఎదుట కార్మికుల ఆందోళన


ఆందోళన చేస్తున్న కార్మికులు

హత్నూర, సెప్టెంబర్ 6 : కార్మికుల న్యాయమైన హక్కులను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ హత్నూర మండలం గుండ్లమాచునూర్ శివారులోని ఎపిటోరియా యూనిట్-3 పరిశ్రమ ఎదుట శుక్రవారం కార్మికులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిశ్రమ యాజమాన్యం కార్మికుల హక్కులను కాలరాస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నదన్నారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చే వరకు పోరాటం చేస్తామని తెలిపారు.

కార్మికుల సమస్యలపై దేశ వ్యాప్త ఉద్యమం

మాట్లాడుతున్న సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యుడు రాజయ్య

జిన్నారం, సెప్టెంబర్ 6 : కాంట్రాక్టు, క్యాజువల్ కార్మికుల సమస్యలపై సీఐటీయూ ఆధ్వర్యంలో దేశవ్యాప్త ఉద్యమం చేపట్టినట్లు సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యుడు రాజయ్య తెలిపారు. శుక్రవారం ఖాజీపల్లి పారిశ్రామికవాడలో సీఐటీయూ కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ పోరాటంలో కార్మికులందరూ పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు శ్రీధర్, శేఖర్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

వర్షాలకు నష్టపోయిన పంటలకు పరిహారం చెల్లించాలి

వట్‌పల్లి, సెప్టెంబర్ 6 : అధిక వర్షాలతో నష్టపోయిన పంటలు, కూలిన ఇండ్ల బాధితులకు పరిహారం చెల్లించాలని సీపీఎం అందోల్ డివిజన కన్వీనర్ విద్యాసాగర్ అన్నారు. శుక్రవారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. వ్యవసాయ అధికారులు నష్టపోయిన పంటలను పరిశీలించాలని కోరారు. ప్రభుత్వం స్పందించి బాధితులను ఆదు కోవాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు శ్రీను, మహేశ్ పాల్గొన్నారు.

ముమ్మరంగా వాహనాల తనిఖీ

నాగల్‌గిద్ద, సెప్టెంబర్ 6 : గణేశ్ ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం పుసల్‌పాడ్ చౌరస్తా వద్ద ఎస్సై సాయిలు పోలీసు సిబ్బందితో కలిసి ముమ్మరంగా వాహనాలు తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాహనదారులు నిబంధనలు పాటించాలని, అన్ని రకాల పత్రాలు ఉంచుకోవాలన్నారు. ఆయన వెంట కానిస్టేబుల్ భూమయ్య తదితరులు ఉన్నారు

గెస్ట్ లెక్చరర్లను తీసుకునే ఆలోచన హర్షణీయం

సంగారెడ్డి, సెప్టెంబర్ 6 : సాంఘిక సంక్షేమ గురుకులాల్లో తొలిగించిన గెస్ట్ లెక్చరర్లను తిరిగి విధుల్లోకి తీసుకోవాలనే ప్రభుత్వ నిర్ణయం హర్షణీయమని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అతిమేల మాణిక్ శుక్రవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 6500 మంది గెస్ట్ లెక్చరర్లను విధుల నుంచి తొలిగించిందని విద్యార్థులు ఆందోళన చేయడంతో ప్రభుత్వం నిర్ణయాన్ని తీసుకుని వెనక్కి తగ్గిందన్నారు. తొలిగించిన గెస్ట్ లెక్చరర్లను తిరిగి శుక్రవారం నుంచి విధుల్లో చేరాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు.

గంటలో దొంగలను పట్టుకొన్న పోలీసులు

అందోల్, సెప్టెంబర్ 6 : మహిళ చేతిలోంచి పర్సును కాజేసిన దొంగలను.. సీసీ కెమెరాల ఆధారంగా గంట వ్యవధిలో దొంగలను చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాలు.. శుక్రవారం పుల్కల్ మండలం మంతూర్ గ్రామానికి చెందిన మహిళ అన్నాసాగర్ ఉర్సుకు హాజరైంది. తిరుగు ప్రయాణంలో ఆ మహిళ జోగిపేట బస్టాండ్‌లో బస్సు కోసం ఎదురు చూస్తున్నది. గమనించిన దుండగులు చేతిలోని పర్సును అపహరించారు. వెంటనే ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది. స్పందించిన పోలీసులు సీసీ కెమెరాల ఆధారంగా గంట వ్యవధిలో చోరీకి పాల్పడిన మాసాన్‌పల్లికి చెందిన వడ్డె దుర్గమ్మ, వడ్డె మారుతిని అదుపులోకి తీసుకొన్నారు. అనంతరం బాధితురాలికి పర్సును అందజేశారు.

మల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన

న్యాల్‌కల్, సెప్టెంబర్ 6 : మండల పరిధిలోని మామిడ్గి గ్రామంలో శుక్రవారం హేమారెడ్డి మల్లమ్మ అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

PUBLIC NOTICE

The General Public hereby informed that my clients (1) Sri Jupally Janardhan Rao, s/o: Late Sri J.Kondal Rao, Aged about: 45 years, Occ: Business, R/o: H.No: 4-32-1494/2/48/1, Venkata Papaiah Nagar, Allwyn colony Phase-II, Near Last Bus stop, Kukatpally, Hyderabad, T.G -72, & (2) Sri Shanaboina Narsimlu, S/o: Sri Hanumaiah, Aged about: 45 years, Occ: Business, R/o: H.No: 4-32-1427/2, Allwyn colony Bus stop, Venkata Papaiah Nagar, Kukatpally, Hyderabad, T.G -72 has entered into Agreement of Sale with Smt Vaijayantimala Biradar, w/o: Sri Konka Ramesh, Aged about: 53 years, Occ: Housewife, R/o: 1, Machnoor, Jharasangam, Sangareddy, T.G-502246 rep by her GPA Holder Sri Biradar Shashidar, S/o: Sri Biradar Pandarinath, Aged about: 50 years, Occ: Business, R/o: H.No: 2-20, Machnoor, Jharasangam, Sangareddy, T.G-502246 in respect of All that the Agriculture land in Sy.No: 25/A3AA3/1, an extent of Ac 00-25 gts in Sy.No: 25/A3AA3 an extent of Ac 1-05 gts thus the total extent of Ac 01-30 Gts situated at Yousufpur village, Raikode Mandal, Sanga reddy District, T.G and bounded by: NORTH: Land of Konka Ramesh, SOUTH: Land of Javeed Mohamed, EAST: Land of Panadi, WEST: Kappad To Raikode Road and paid substantial amount as earnest money.

If any person or persons, institute or organization has got any objections or claims in respect of the above transaction, shall contact the undersigned with documentary evidence in support of your claim within a week from the date of this publication. Thereafter no claim whatsoever shall be entertained and my clients shall proceed with the further sale transaction as per law.

Sd/- G.SRINIVAS
Advocate
Off # Flat No: 631, Pent House, Surabhi Plaza, Vivekananda Nagar Colony, Kukatpally, Hyderabad, T.G -72.
Phone: 040-35518577/ 9848666497.